నేడు మండల సర్వసభ్య సమావేశం

కొడంగల్, జనవరి 23: మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పాండు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గౌరవ సభ్యులతో పాటు అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. అధికారులు శాఖాపరవైన తాజా నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని ఆయన సూచించారు.

అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పరిగి టౌన్, జనవరి 23: పరిగి, దోమ, పూడూరు మండలాల్లోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టులకు ఆసక్తిగల వారు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ హరిశ్చందర్ తెలిపారు. కనీస విద్యార్హత 7వ తరగతి, 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు ఆయా మండలాల్లోని మండల విద్యావనరుల కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

పరిగి టౌన్, జనవరి 23 : ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ వ్యక్తి కాలువలో శవమై తేలాడు. మిట్టకోడురు గ్రామానికి చెందిన బైండ్ల ఎల్లప్ప(65) పక్షవాతంతో బాధపడుతుండేవాడు. ఇంటి నుంచి మూడు రోజుల క్రితం బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. మంగళవారం గ్రామ సమీపంలోని కాలువ లో శవమై కనిపించాడు. భార్య భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీవోగా మహేష్‌కుమార్

బొంరాస్‌పేట, జనవరి 23 : మండల పంచాయతీ అధికారిగా మహేశ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీవోగా పని చేస్తున్న పాండు గత ఏడాది నవంబరులో గుండెపోటుతో మృతిచెందారు. అప్పటి నుంచి ఎంపీవో పోస్టు ఖాళీ గా ఉంది. మండల ఎంపీవోగా సుశీల్‌కు మార్‌ను నియమించినా వెంటనే ఆయనకు మర్పల్లికి డిప్యూటేషన్ ఇచ్చారు. మర్పల్లి ఎంపీవోగా ఉన్న మహేష్‌కుమార్‌ను బొం రాస్‌పేట ఎంపీవోగా డిప్యూ టేషన్‌పై నియమించారు.

వసతుల కల్పనకు కృషి చేస్తా

తుర్కయంజాల్, జనవరి 23 : ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మున్సిపాలిటీ కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలో రూ.8 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఇక పరుగులే..

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, జనవరి 23 : పరిగి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో సర్పంచ్ లక్ష్మి ఆనంద్, వార్డు సభ్యులు, నాయకులతో కలిసి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి సమస్యను పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గతంలో జరగని అభివృద్ధిని చేసి చూపిస్తామన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని, వంద రోజుల్లో మిగతా గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. దీనికి గాను అన్ని విధాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని తెలిపారు.అనంతరం ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీపీవో తరుణ్‌కుమార్, కులకచర్ల ఎంపీపీ సత్య హరిశ్చంద్ర, ఎంఈవో అబీబ్‌హైమద్, ఎంపీడీవో నాగవేణి, ఎంపీవో కరీమ్, ఏపీవో వెంకటేశ్, సీసీ వెంకటయ్య, ఉపసర్పంచ్ చంద్రభూపాల్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, నాయకులు కృష్ణయ్య, యాదయ్య, నర్సింహులు, బాలకృష్ణ, ఆనంద్, భీమయ్య, భాస్కర్, బాబు, రవికుమార్, చంద్రయ్య, వెంకటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

కొడంగల్: బీఎల్‌వోలకు సూచనలు అందిస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్. బొంరాస్‌పేట: బీఎల్‌వోల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

కొడంగల్, జనవరి 23: ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోల సమావేశాన్ని నిర్వహించి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, ఫిబ్రవరి 8వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించాల్సి ఉంటుందన్నారు. ఈ లోగా కొత్త ఓటర్ల నమోదు, చనిపోయిన వారి, వలస వెళ్లిన, డూప్లికేట్ పేర్లు వంటి తొలగింపు, ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే వాటిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: అర్హులైన ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తహసీల్దార్ వెంకటేశ్ బీఎల్‌వోలను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 8వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నందున ఆలోగా కొత్త ఓటర్ల నమోదు, చనిపోయిన వారి పేర్లు, వలస వెళ్లిన వారి పేర్లు, డూప్లికేట్ పేర్ల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ రవిచారి ఉన్నారు.

ధాన్యం డబ్బులు ఇప్పించాలని ఆందోళన

రైతులతో మాట్లాడుతున్న ఎస్ఐ భరత్‌రెడ్డి

కొడంగల్, జనవరి 23: వరి ధాన్యం కొనుగోలు చేసుకొని డబ్బులు చెల్లించడం లేదని రైతులు పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో మంగళవారం ఆందోళన చేశారు. పట్టణంలోని ఓ దళారీ ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కల్పించుకొని డబ్బులు ఇప్పించాలని కోరారు. ఎస్ఐ భరత్‌రెడ్డి రైతులతో మాట్లాడారు. న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని భరోసా కల్పించారు. దాంతో రైతులు ఆందోళన విరమించారు.

ఘనంగా ఊరడమ్మ జాతర

తాండూరు రూరల్, జనవరి 23: తాండూరు మండలం, నారాయణపూర్ గ్రామంలో మంగళవారం ఊరడమ్మ జాతర ఘనంగా జరిగింది. డప్పు వాయిద్యాలతో ఊరే గింపుగా మహిళలు పెద్ద సంఖ్యలో బోనమెత్తి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. కొంత మంది గంప నైవేద్యం సమర్పించారు. పోతురాజుల విన్యాసాలతోపాటు భవిష్యవాణి కార్యక్రమం నిర్వహించారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్, జనవరి 23 : మున్సిపల్ పరిధిలోని గెరిగెట్‌పల్లి రైల్వే బ్రిడ్జి దగ్గర జరుగుతున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని రోజులుగా రోడ్డు సరిగ్గా లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గెరిగెట్‌పల్లి వాసులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. కొంత మంది దాతలు, చైర్మన్ ఆర్థిక సాయంతో పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఇందకుగాను దాతలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సామ రాంచంద్రా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సామ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజులా రమేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

వికారాబాద్, జనవరి 23 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడుత సామాజిక తనిఖీని మంగళవారం వికారాబాద్ మండలం శ్రీ శక్తి భవనం ముందు అదనపు డీఆర్‌డీవో ఆయా గ్రామాల కార్యదర్శులతో ప్రజావేదిక నిర్వహించారు. ఏప్రిల్ ఒకటి 2022 నుంచి 31 మార్చి 2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జనవరి 4 నుంచి జనవరి 23 వరకు అదనపు డీఆర్‌డీవో సామాజిక తనిఖీలు చేపట్టారు. గ్రామంలో మహా త్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల వివరాలు తెలుసుకున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు జరిపిన తప్పిదాలకు రూ.31,870 జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రకళ, ఎంపీడీవో సత్తయ్య, ఎస్ఆర్‌పీ రజిత, ఎస్‌టీఎం అంజాద్‌అల్లీ, ఏపీవో శ్రీనివాస్, ఈసీ నవీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ

చేవెళ్ల రూరల్, జనవరి 23 : విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కమ్మెట సర్పంచ్ తులసిరాజు అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత అంజన్ కుమార్ గౌడ్ షూస్ ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాధవ్‌గౌడ్, సురేందర్‌గౌడ్, దర్శన్‌గౌడ్, శేఖర్‌గౌడ్, విష్ణువర్ధన్‌గౌడ్, రామకృష్ణ, జంగయ్య, విద్యా కమిటీ చైర్మన్లు పాండు, అంజి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

12 తులాల బంగారం, రూ. 90 వేల నగదు చోరీ

షాద్‌నగర్, జనవరి 23 : షాద్‌నగర్ పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం కేవలం 20 నిమిషాల వ్య వధిలోనే చోరీ జరిగింది. బాధితుడి కథనం ప్రకారం షాద్‌నగర్ మున్సిపాలిటీ రాంనగర్‌కాలనీలో రాజు యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. మంగళవారం మధ్యాహ్నం అతడు కుటుం బ సభ్యు లతో కలిసి ఇంటికి తాళం వేసి బయటకెళ్లాడు. తిరిగి 20 నిమిషాల తర్వాత వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉన్నది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉన్నది. అందులో ఉండాల్సిన 12 తులాల బంగారం, రూ. 90 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితుడు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీ సులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

ఘనంగా నేతాజీ జయంతి

తాండూరు: నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు, నేతలు

తాండూరు, జనవరి 23: నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు మంగళవారం తాండూరు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. తాండూరు పట్టణంతో పాటు తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లోని గ్రామాలు, విద్యాలయాల్లో నేతాజీ విగ్ర హాని కి, చిత్రపటానికి రాజకీయ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తాండూరు పట్టణం శాంత్‌మహాల్ చౌరాస్తాలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, కౌన్సిలర్లతో పాటు బీసీ సంఘం నాయకులు, యువజన సంఘం ప్రతినిధులు, పోలీ సులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. ఈ సందర్భం గా మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ నేతాజీని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

మర్పల్లి: మండలంలోని కోటమర్పల్లిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాచన్న, సొసైటీ మాజీ చైర్మన్ రఘుపతి రెడ్డి, జిల్లా బీజేపీ మాజీ ప్రధానకార్యదర్శి బలరామ్‌గౌడ్, శ్రీశైలం గౌడ్, నర్సింహులు, కృష్ణయ్య, సురేశ్ యాదవ్,రాజయ్య, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి : డీఎల్‌పీవో

అంతారం గ్రామంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో అనిత

ధారూరు, జనవరి 23 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటిపన్ను వసూలును పూర్తి చేయాలని వికా రాబాద్ డీఎల్‌పీవో అనిత అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. అంతకు ముందు మండలంలోని అంతారం గ్రామాన్ని సందర్శించి పంచాయతీలోని పలు రికార్డులను సర్పంచ్ నర్సిరెడ్డి, ఎంపీవో షఫిఉల్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నులను త్వరగా వసూలు చేయడంతోపాటు శానిటేషన్ పనులను పర్యవేక్షించాలని సూచించారు. పంచాయ తీల్లోని రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

బొంరాస్‌పేట ఉన్నత పాఠశాలలో కబడ్డీ ఆడుతున్న బాలికలు

బొంరాస్‌పేట, జనవరి 23 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాస రచన, ఉపన్యాస పోటీలు, క్విజ్, పాటలు, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహిస్తున్నారు. ఆటల్లో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, రన్నింగ్, స్కిప్పింగ్, షాట్‌పుట్ పోటీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొంటున్నారు. విజేతలకు జెండా వందనం రోజున బహుమతులను ప్రదానం చేస్తారు. ఆటల పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా విద్యార్థులు సాధన చేస్తున్నారు.

అవిశ్వాసాన్ని వీడి అభివృద్ధిపై దృష్టి పెట్టండి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

బండ్లగూడ, జనవరి 23: మేయర్ మహేందర్ గౌడ్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకుని ప్రజల సమస్య పరిష్కారం వైపు దృష్టిని కేంద్రీకరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పేర్కొన్నారు. ఇటీవల బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్ గౌడ్‌పై డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటిస్తూ కలెక్టర్ శశాంకకు నోటీసు అందజేసిన విషయం తెలిసిందే. వారం పది రోజులుగా అవిశ్వాస తీర్మానం చేసిన వారంతా క్యాంపులో ఉన్నారు. మేయర్ మహేందర్ గౌడ్ ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ దృష్టికి తీసువెళ్లారు. దీంతో ఆయన మంగళవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేయర్ మహేందర్ గౌడ్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగేండ్లుగా కార్పొరేషన్ అభివృద్ధికి మేయర్ మహేందర్ గౌడ్‌తో పాటు తాను నిరంతరం కృషి చేశామన్నారు. మేయర్ మహేందర్ గౌడ్ చేసిన తప్పులను చూపించాలని తెలిపారు. అవిశ్వాసం పేరుతో కాలయాపన చేయొద్దని హెచ్చరించారు. మేయర్ మహేందర్ గౌడ్ తప్పు చేసుంటే ప్రజలలో ఉండి తేల్చుకోవాలని, లేదా తమ దృష్టికి తీసుకు వస్తే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. తమ పై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి ఎన్నుకున్న ప్రజలకు మోసం చేస్తే అభివృద్ధి కుంటు పడుతుందని తెలిపారు. వెంటనే అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకుని ప్రజల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్లు శ్రీలతా సురేష్ గౌడ్, పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాందాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహ, బీజేఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేష్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, నాయకులు పాపయ్య, అంతరం, నరేష్, రాజు, జగదీష్, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేష్, రాజు, సుమన్ గౌడ్, సుందర్ గౌడ్, రాముడు యాదవ్ పాల్గొన్నారు.

డ్యుయల్ డెస్క్ బెంచీలు అందజేత

దోమ, జనవరి 23: బొంపల్లి ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ పరిధి లోని ఎనిమిది పాఠశాలలకు మోడి బిల్డర్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మం గళవారం 106 డ్యుయల్ డెస్క్ బెంచీలు, 10 గ్రీన్‌బోర్డులు, 16 టేబుల్స్‌ను హెచ్ఎం వెంకట్ అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో హరిశ్చందర్, సర్పంచ్ సురేశ్ ఎంపీటీసీ రాములు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి పరామర్శ

తాండూరు రూరల్, జనవరి 23: తాండూరు మండలం, జినుగుర్తి సర్పంచ్ పి.రత్నమ్మ, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రామలింగారెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్‌పటేల్ పరామర్శించారు. సర్పంచ్ రత్నమ్మ భర్త, రామలింగారెడ్డి తండ్రి ఏసురెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

PUBLIC NOTICE

The general public at large are hereby informed that my client Mr. Syed Ahmed Hussain S/o. Late, Syed Mahmood Hussain have entered into an agreement of sale to purchase all that the Dry Agricultural Land in Sy. Nos. 2ఇ/1/2, Admeasuring Ac. 0.09 Gts, and in Sy No. 2ఇ/1/1/2/2, Admeasuring Ac. 0-07.50 Gts, total admeasuring Ac. 0-16.50 Gts, situated at Thirmalapur Village and Grampanchayat, Pudur Mandal, Vikarabad Dist. T.S. Bounded by North: 12-0Ft Road, South: Land of Mani W/o. Nijya, East: BT Road, West: Land of Kishan S/o. Chinya from Mr. V.Prem Kumar S/o. V. Vagya and Mrs. V. Umli Bai, w/o. V. Prem Kumar both R/o. 1-36, Thirumalapur Village and Grampanchayat, Pudur Mandal, Vikarabad Dist. T.S. and others,and have paid substantial earnest money.

If any person(s) having any right, title or objection in the said property shall approach the undersigned with all original documents within 7 days failing which, the said transaction will be completed and no claim or objection of any kind thereafter will be entertained in any manner.

Sd/- **SHAIK MUJAHED ALI**
Advocate
#19-2-395/A/1&2, Opp: Masjid Hakeem Mir Wazir Ali, Hyderabad.
T.S. Cell: 9393260160.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ఆదిబట్ల, జనవరి 23: సైబర్ నేరాలపై ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలని ఆదిబట్ల ఎస్ ఐ రాజు అన్నారు.మంగళవారం బొం గుళూరు మోడల్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్‌క్రైంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు సెల్ ఫోన్లో ఫేస్‌బుక్, ఇన్ స్టాగ్రాంలో పరిచయం లేని వ్యక్తులతో ఫొటోలు షేర్ చేసుకోవద్దని అన్నారు. ము ఖ్యంగా ఎంతో మంది సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా ఆశలు చూపి మోసాలకు పాల్పడు తున్నారన్నారు. ఇప్పటికి ఎంతో మంది సైబర్ నేరగాళ్లకు చిక్కి విలవిలలా డుతు న్నారన్నారు.అందుకే ప్రతి ఒక్కరూ ఈ విషయాల పై అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్, ఉమెన్స్ కానిస్టేబుల్ శారద, ప్రిన్సి పాల్ లావణ్య పాల్గొన్నారు.

గాంధీ దవాఖానను సందర్శించిన కమిషనర్

గాంధీ దవాఖానలో పర్యటించిన కమిషనర్ కర్ణన్

బన్సీలాల్‌పేట్, జనవరి 23: గాంధీ దవాఖానను మంగళవారం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్, ఐఏఎస్ ఆర్.వి.కర్ణన్ సందర్శించి, టీఎస్ఎంఎస్ఐడీసీ ద్వారా కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఎనిమిదో అంతస్తులో రూ.40 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న రాష్ట్ర అవయవ మార్పిడి కేంద్రం (ఎస్ఓటీసీ)ని ముందుగా పరిశీలించారు. ఆరు రకాల అవయవాల మార్పిడికి కావలసిన అన్ని సదుపాయాలను ఇక్కడ కల్పిస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటివరకు పూర్తి అయిన ఆపరేషన్ థియేటర్ల నిర్మాణ పనుల వివరాలను అధికారులు ఆయనకు వివరించారు. అలాగే, ఇటీవల ప్రారంభించిన సంతాన సాఫల్య కేంద్రం గురించి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా సర్కారు దవాఖానలో రూ.5 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన అత్యాధునిక సాంకేతిక ప్రమాణాల యంత్రాలతో కూడిన ఇన్-విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) సంతాన సాఫల్య కేంద్రం అద్భుతంగా పనిచేస్తున్నదని వైద్యులు వివరించారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

నందిగామ, జనవరి 23 : అతి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు బైకును ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన నంది గామ పాత జాతీయ రహదారిపై మం గళవారం సాయంత్ర జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. నందిగామ మండలం చంద్రయాన్‌గూడ గ్రామానికి చెందిన చెదురువల్లి రవీందర్‌గౌడ్(40) తన బైకుపై షాద్‌నగర్‌కు వెళ్తున్నాడు. గ్రామ సమీపంలో షాద్‌నగర్ నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు అతి వేగంగా వచ్చి బైకును ఢీకొనడంతో రవీం దర్‌గౌడ్‌కు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పోలీసులు షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమిం చడంతో చికిత్స పొందుతూ మృతి చెం దాడు. మృతుడికి భార్య, కూతురు, కుమా రుడు ఉన్నారు. మృతుడి భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కరసేవకులకు సన్మానం

మంచాల, జనవరి 23: అయోధ్యకు 1990-92-2004 సంవత్సరంలో మంచాల మండలంలోని లింగంపల్లి, ఆరుట్ల, తాళ్లపల్లి గూడ, తిప్పాయిగూడ, నోముల, మంచాల గ్రామాల నుంచి వందమంది కరసేవకులు అయోధ్యకు వెళ్లారు. అప్పుడు అయోధ్య కరసేవలో పాల్గొన్న వారిని వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు విష్ణు వర్ధన్‌రెడ్డి, జగన్‌రెడ్డి, వినోద, ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.